## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:242 | బుధవారం ఏప్రిల్ 1, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హార్మూజ్‌లో అధికారికంగా టోల్ వసూలు..

### ఎంతో తెలుసా..?

- భారీ ఛార్జీలు: ఒక్కో చమురు ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ. 18.90 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించారు.
- నిషేధాలు: అమెరికా మరియు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకల రాకపోకలపై ఇరాన్ నిషేధం విధించింది.
- అమలు: ఇప్పటికే 26 నౌకలు IRGC (ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్) నిర్దేశించిన నిబంధనల ప్రకారం క్లియరెన్స్ పొంది ప్రయాణించాయి.



2లో..

## మహిళలకు నెలకు రూ.3వేలు..

అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల





2లో..

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

### అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



## ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు**
**ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.


## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

- ధునాతన సాంకేతికత: బీడీఎల్ (దీణూ) సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో అందించిన ఏఐ (ఙూX) సాంకేతికత కలిగిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని బాలకృష్ణ ప్రారంభించారు. ఇది తక్కువ సమయంలోనే కచ్చితమైన ఫలితాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

2లో..



## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.




### నలుగురికి తీవ్రగాయాలు


- రాష్ట్ర హోంమంత్రి అనిత ఈ ఘటనపై తక్షణమే స్పందించారు.
- కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి పేలుడు వివరాలు తెలుసుకున్నారు.
- గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

2లో..

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే




ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు.



## ఇంద్రకీలాద్రిపై సిబ్బంది చేతివాటం.. బంగారాన్ని రోల్డ్‌గోల్డ్‌గా మార్చేందుకు యత్నం



ఇంద్రకీలాద్రి: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు.

2లో..

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు: హరీశ్‌రావు

ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.



## రాష్ట్ర విభజన కంటే..

వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల




2లో..

- అభివృద్ధి - సంక్షేమం: కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని, సంపదను సృష్టిస్తూనే ప్రజలకు పంచుతున్నామని చెప్పారు.
- కీలక విజయాలు: ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

## ఐఎ ఎఫ్ టి మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి31


జన నాడి
www.jananadinews.com
11 Feb 2026 - Page 3

సామాజిక రుగ్మతలు మూఢనమ్మకాల మాయలో సమాజం

జననాడి,ఫిబ్రవరి
సమాజం అభివృద్ధి చెందుతున్న కొద్దీ విజ్ఞానం, సాంకేతికతలు పెరుగుతున్నాయి. కానీ ఇదే సమయంలో కొన్ని సామాజిక రుగ్మతలు ఇంకా మన మధ్య కొనసాగుతున్నాయి. అందులో ప్రధానంగా కనిపించేది మూఢనమ్మకాలు. శాస్త్రీయ ఆధారాలు లేకపోయినా, భయాలు, అపోహలు, అనుభవాల పేరుతో మనుషులు నమ్మే ఈ మూఢ విశ్వాసాలు వ్యక్తిగత జీవితం నుండి సామాజిక వ్యవస్థ వరకు ప్రభావం చూపుతున్నాయి.
మూఢనమ్మకాల స్వరూపం
మూఢనమ్మకం అంటే శాస్త్రీయ ప్రమాణాలు [illegible]

విద్య మరియు అవగాహన అవసరం
మూఢనమ్మకాలను తగ్గించాలంటే శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి. పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు విజ్ఞానాన్ని, ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించే విధంగా బోధన ఉండాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మీడియా కూడా సమాజంలో శాస్త్రీయ చైతన్యం కలిగించే బాధ్యత తీసుకోవాలి.
చట్టాల అమలు
కొన్ని రాష్ట్రాలు మూఢనమ్మకాలపై ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నాయి. అయితే చట్టాలు ఉండటం [illegible]

మహబూబాబాద్ జిల్లా
భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎ ఎఫ్ టిమహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ కరపత్రాలను ఈరోజు మహబూబాబాద్ మున్సిపాలిటీ ఈదుల పూసపల్లి గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది.
ఈసందర్భంగా ఐఎ ఎఫ్ టి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ, కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను 4లేబర్ లేబర్ కోడ్ లు గా సవరణ చేసిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ భారత దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు.
పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు, ఎందరో కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ చేయడం అనేది కార్మికుల హక్కులను కాలరాయడమే అని ఆయన అన్నారు.
నాలుగు లేబర్ కోడ్ లను.ఏప్రిల్ 1నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నదని ఈ నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎ ఎఫ్ టి ) నిరంతరం కార్మికుల పక్షాన దృఢంగా నిలబడి కార్మికవర్గ హక్కుల కోసం నిజాయితీగా పనిచేస్తుందని అన్నారు. ఏప్రిల్ 5న బయ్యారంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎ ఎఫ్ టి) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ లో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇంకా ఈకార్యక్రమంలో ఐఎ ఎఫ్ టి యు మరియు అనుబంధ సంఘాల జిల్లా,మండల నాయకులు శ్రీనివాస్.దర్గయ్య.వీరన్న.రమేష్. చింటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే....





మెదక్ జిల్లా ప్రతినిధి మార్చి31
( జనసముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నూతన గృహప్రవేశాలను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తుక్కపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన ఐదు లక్షల రూపాయలతో నూతన ఇంటి నిర్మాణం చేపట్టుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ ఆంజనేయులుతో కలిసి ఆమె ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి ద్వారా నిధులు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌర్శంకర్ గుప్తా, కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్, కోనాపూర్ సర్పంచ్ నిర్మల మల్లేశం, సంగాయిపేట సర్పంచ్ పుత్ర కాంతమ్మ ప్రభాకర్, పోతుంశెట్టిపల్లి గౌరీ శంకర్, సోమ నర్సింలు, వరిగుంతం సర్పంచ్ యోహాన్, అప్పాజీపల్లి ధనరాజ్, యువ నాయకులు పోతంశెట్టిపల్లి సురేష్ గౌడ్ , సీనియర్ నాయకుడు చిట్యాల యాదయ్య, తుక్కాపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఘాట్‌రోడ్డులో బీటీ పనులు.. తితిదే కీలక సూచన

తిరుమల: శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల మొదటి ఘాట్ రోడ్డు (తిరుమల నుంచి తిరుపతి వెళ్లే కనుమ దారి)లో బీటీ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు మరింత అప్రమత్తంగా వాహనాలను నడపాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విజ్ఞప్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఘాట్ రోడ్డును మూసివేయకుండా నిర్దేశించిన సమయాల్లో మాత్రమే పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపింది.

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.. నలుగురికి తీవ్రగాయాలు

మొదటిపేజీ తరువాయి
చల్లపల్లి: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.
జిల్లా ఎస్పీతో మాట్లాడిన హోంమంత్రి
పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

## ఇంద్రకీలాద్రిపై సిబ్బంది చేతివాటం.. బంగారాన్ని రోల్డ్‌గోల్డ్‌గా మార్చేందుకు యత్నం

మొదటిపేజీ తరువాయి
అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అనుమానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా విషయం వెలుగుచూసింది. తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1.25లక్షల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన సిబ్బందికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

## రాష్ట్ర విభజన కంటే..
### వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల

మొదటిపేజీ తరువాయి
కర్నూలు: రాష్ట్ర విభజన, వైకాపా దివాలా పాలన అనంతరం ఇప్పుడిప్పుడే పరిస్థితి మెరుగవుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు ఎలా మెరుగుపరుస్తున్నారో వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి నిమ్మల పాల్గొన్నారు."అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోంది. 2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర విభజన కంటే గత వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం జరిగింది. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు అందిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నాం. విధ్వంసమైన పోలవరాన్ని గాడిలో పెట్టాం. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసేలా పనులు చేస్తున్నాం. సంపద సృష్టిస్తూ.. ప్రజలకు సంపద పంచేలా చంద్రబాబు పాలన సాగుతోంది" అని నిమ్మల వివరించారు.

## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: క్యాన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉంచాలనేదే తమ లక్ష్యమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆస్పత్రిలో అడ్వాన్స్ అల్ట్రాసౌండ్ సహా పలు పరికరాలు, అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.
"బీడీఎల్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ఆస్పత్రికి విరాళంగా ఇచ్చారు. ఏఐ సాంకేతికత కలిగిన యంత్రం ఇది. తక్కువ సమయంలోనే స్కానింగ్ చేసి కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. దాతల సహకారంతో ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు అందించగలుతున్నాం. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, పారిశ్రామికవేత్తలు, దాతల సహకారంతో ఆస్పత్రి ఈ స్థాయికి చేరింది. త్వరలో దీన్ని విస్తరిస్తాం. ఏపీ రాజధాని పరిధి తుళ్లూరులో మరో వారం రోజుల్లో ఆస్పత్రి నిర్మాణం ప్రారంభిస్తాం" అని బాలకృష్ణ తెలిపారు.

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ డొల్ల అని.. అందుకే దానికి సంబంధించిన పత్రాలను చించివేశామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
"తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కోటి మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపాం. నీటిపారుదల శాఖ పద్దుపై చర్చ సమయంలో మమ్మల్ని సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు, ఉద్యోగాలపై నిలదీశాం. 16వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పింది. సీఎం రేవంత్ మాత్రం 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాకి లెక్కలు చెబుతున్నారు. శాసనసభలో సీఎం పహిల్వాన్ భాష మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై మా పోరాటం కొనసాగుతుంది" అని హరీశ్‌రావు అన్నారు.

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి


ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

మొదటిపేజీ తరువాయి
వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷–రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా
తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

## హర్మూజ్‌లో అధికారికంగా టోల్ వసూలు..

మొదటిపేజీ తరువాయి
చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ లో టోల్ వసూల్‌కు ఇరాన్ పార్లమెంట్ సెక్యూరిటీ కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో అధికారికంగా ఇరాన్ ఆ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ఇక నుంచి టోల్ వసూలు చేయనుంది. ఈ మేరకు హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక్కో చమురు ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్లు వసూలు చేయనున్నారు. ఆ దేశ అధికారిక మీడియా ఐఆర్ఐబీ ఈ విషయాన్ని వెల్లడించింది.
హర్మూజ్‌పై ఇరాన్ సార్వభౌమాధికారాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఐఆర్ఐబీ తెలిపింది. ఇందులో జలమార్గాన్ని పరిరక్షించే భద్రతా ఏర్పాట్లు, సముద్రయాన భద్రతను నిర్ధరించే చర్యలు, ఆర్థిక నిబంధనలు, అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన నౌకల రాకపోకలపై నిషేధం వంటివి ఉన్నాయని పేర్కొంది. ఐఆర్‌జీసీ (×=+జ) నిర్దేశించిన టోల్ (ఎశీశ్రీ టశీతీ ాష్ట్రఱజూం) సిస్టమ్ నిబంధనలు పూర్తిచేసి ఇప్పటివరకు 26 నౌకలు హర్మూజ్‌ను దాటినట్లు పేర్కొంది. ఇందుకోసం ఆయా నౌకలు సంబంధిత పత్రాలు సమర్పించి, క్లియరెన్స్ కోడ్‌లు పొందినట్లు తెలిపింది.
వ్యతిరేకించిన అమెరికా..
హర్మూజ్‌పై ఇరాన్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. జలసంధిపై టెహ్రాన్ నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. 'ఇప్పుడు దేశాలు ఇతర దేశాలనే కాకుండా అంతర్జాతీయ జలమార్గాలను కూడా స్వాధీనం చేసుకొని, తమవిగా చెప్పుకోవచ్చనే కొత్త విధానం వచ్చింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మరోవైపు జలసంధిలో నౌకలపై టోల్ విధించడాన్ని జీ7 దేశాలు తప్పుబట్టాయి. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నాయి.

అస్సాం (ూాంఝఎ) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. భాజపా మంగళవారం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)తో పాటు మహిళలకు నెలకు రూ.3వేలు అందిస్తామంటూ పలు హామీలు ప్రకటించింది. మొత్తం 31 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ (ఎఱఎఝత్ఝ దీఱంఝ ాఝతీఎఝ), ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు. కాగా.. 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మహిళలకు నెలకు రూ.3వేలు..

మొదటిపేజీ తరువాయి
మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..
రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా.. అస్సాం అంతటా యూసీసీ అమలు
వరదరహిత రాష్ట్రంగా చర్యలు
బంగ్లాదేశీ మియాలు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం
అరుణోదయ పథకం కింద మహిళలకు నెలకు రూ.3వేలు అందజేత
ఐదేళ్లలో 2 లక్షల మందికి ఉద్యోగాల కల్పన
లఖ్‌పతి దీదీ పథకం కింద 40లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు

## తెలంగాణలో 8 మంది అదనపు ఎస్పీలకు పదోన్నతి




హైదరాబాద్: రాష్ట్రంలో 8 మంది అదనపు ఎస్పీలకు.. ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన వారిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని తెలిపింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు.

# కలలు కనండి వాటిని పట్టుదలతో నిజం చేసుకోండి.

**•సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్ పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ వారు నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు.

ముఖ్య అతిథిగా హాజరైన..

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఢ టాస్క్. సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.అనంతరం .విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక ప్రదర్శనలు, నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి,ఈ సందర్భంగా చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను అభినందించిన. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.ఈ




పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవాటు చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టి ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు.అలాగే,“కలలు కనండి… వాటిని సాకారం చేసుకోండి” అనే ఏ.పీ.జే అబ్దుల్ కలాం.ప్రేరణాత్మక సందేశాన్ని గుర్తుచేస్తూ,విద్యార్థులు తమ లక్ష్యాల దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని పేర్కొంటూ,తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం ఇవ్వాలని,వారి ఆసక్తులను గుర్తించి సరైన మార్గంలో నడిపించాలని సూచించారు,అలాగే విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత ముఖ్యమని,వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు,ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసి విలువైన సమయాన్ని కేటాయించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో…పాఠశాల చైర్మన్చుక్క అల్లాజి గౌడ్,అకడమిక్ అడ్వైసర్ సుదర్శన్ రెడ్డి,డైరెక్టర్ సావిత్రి, కరస్పాండెంట్ సుజాత.తో పాటునియోజవర్గ ఢ స్థానిక ప్రజా ప్రతినిధులు,పాఠశాలఉపాధ్యాయిని,ఉపాధ్యాయు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిది మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 31**

కుషాయిగూడ: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో ఈసీఐఎల్ బస్టాండ్‌లో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక రంగాలలో సరికొత్త మార్పులకు దారి తీస్తోంది. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభమైన ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు విశేషంగా లాభపడుతున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళల ఉచిత ప్రయాణాల విలువ నేటితో రూ.10,000 కోట్లకు చేరిందని



అధికారులు తెలిపారు.కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, గతంలో రవాణా ఖర్చుల కోసం నెలకు రూ.1,500 నుండి రూ.2,500 వరకు ఖర్చు చేసే సాధారణ, మధ్యతరగతి మహిళలు, విద్యార్థినులు, కూలీలు ఇప్పుడు ఆ మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ పొదుపు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్లకు చేరడం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శనమని పేర్కొన్నారు.మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం గణనీయంగా పెరిగిందన్నారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతంగా ఉన్న మహిళల ప్రయాణికుల శాతం ప్రస్తుతం 67 శాతానికి పైగా పెరిగిందని తెలిపారు. రోజుకు సగటున 35 లక్షల మందికి పైగా మహిళలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఎంఎఫ్ఎన్ కీర్తి కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, రాజేష్ నాయుడు, వెల్ఫేర్ మెంబర్ రాములు, మహేందర్ రెడ్డి, ఎస్బీఐ భగవంతం, డ్రైవర్ ఉపేందర్, కండక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉల్లాస్ అక్షరాస్యత పథకం విజయవంతం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 31**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్కాజిగిరి, మౌలాలి మరియు కీసర సర్కిల్స్‌లో ఉన్న స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి ఎస్ లోని నిరక్షరాస్యులను నవంబర్--డిసెంబర్ 2025లో గుర్తించారు. వీరిని అక్షరాస్యులుగా మార్చేందుకు వాలంటీర్లు మరియు రిసోర్స్ పర్సన్ల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఉల్లాస్ ఆనం అక్షరాస్యత పథకం కింద 29-03-2026 ఆదివారం పరీక్షలు నిర్వహించబడినవి. యు.సి.డి సెక్షన్ ఆధ్వర్యంలో, గుర్తించిన పరీక్షా కేంద్రాల్లో



ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరిగాయి.ఈ పరీక్షల్లో చదవడం, వ్రాయడం మరియు సులభ గణితం అంశాలపై మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహించారు. కమ్యూనిటీ హాళ్లు మరియు డ్వాక్రా భవనాల్లో ఏర్పాటైన సెంటర్లలో మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు.మౌలాలి--మల్కాజిగిరి సర్కిల్లో 1,421 మంది నమోదు కాగా, 1,323 మంది (93%) పరీక్షలకు హాజరయ్యారు. కీసర సర్కిల్లో 4,700 మంది నమోదు కాగా, 4,356 మంది (92.7%) పరీక్ష రాశారు. మొత్తం 5,661 మంది మహిళలు మరియు 18 మంది పురుషులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.ఉల్లాస్ అక్షరాస్యత పథకం విజయవంతంగా అమలై, ప్రజలలో అక్షరాస్యతపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన అధికారులు, వాలంటీర్లు మరియు పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు.

# గోపాలపూర్ గ్రామంలో అవగాహన సదస్సు

**•ఆరు గ్యారెంటీలు, పరిశుభ్రత, డ్రగ్స్ నివారణపై చైతన్యం**

**ఎల్కతుర్తి మార్చి 31(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీమ్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీమ్ లీడర్ జి.డి. సుధాకర్ నేతృత్వం వహించగా, కళాబృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా గ్రామ ప్రజలకు పలు ముఖ్య అంశాలపై చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన “ఆరు గ్యారెంటీలు”పై వివరంగా తెలియజేసి, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అదేవిధంగా గ్రామ పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను కళారూపాల ద్వారా వివరించి, యువత దూరంగా ఉండాలని సూచించారు. అలాగే వేసవికాలం నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. తగినంత నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు తిరగకపోవడం, తేలికపాటి దుస్తులు ధరించడం వంటి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు: జి.డి. సుధాకర్, శనిగరం బాబ్జి, ముష్యం యోగానంద్,పుల్లవెంకటస్వామి, వేల్పుల విజేందర్, అడ్డూరి శ్రీనివాస్, మారపల్లి జాన్ ఎండి, రహీం, బూడిద సురేందర్, బొంకురి ప్రభాకర్, గడ్డం కళావతి, అంతడపుల శారదారాణి, అంబాల జయ, విరబోయిన ప్రియాంక, బొంకురి రాణి తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఈ అవగాహన కార్యక్రమానికి మంచి స్పందన తెలుపగా, ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.

## పినపాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని -- మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు కీలక ముందడుగు వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారిని హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క కి వినతిపత్రం అందజేశారు.

**రవాణా, కనెక్టివిటీ:**

మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకాగూడెం,



గుండాల, అల్లపల్లి, బూర్గంపాడు మండలాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణం, హై లెవల్ బ్రిడ్జిల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**అంగన్‌వాడీ భవనాలు:**

సుమారు 173 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరారు.

**ఖాళీల భర్తీ ఢ వేతనాలు:**

అంగన్‌వాడీ టీచర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేయడంతో పాటు వారి వేతనాలను పెంచి, సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సమర్పించిన వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్‌వాడీ భవనాలు టీచర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విఠాయిపల్లికి చెందిన వెంకటయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మంగళవారం వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా 3 వేల రూపాయలు కుటుంబ



సభ్యులకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచుకొండ జగదీష్, గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్, చంద్రు నాయక్, మాజీ సర్పంచ్ సాలయ్య, పాపయ్య, కిషోర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

**జనసముద్రం న్యూస్ మార్చి:31**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ 6ఙ10 మీటర్ల షటిల్ రన్ 800 మీటర్ల పరుగు పందెం ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన




విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ నరేష్ కోచ్ మల్లికార్జున్ మంగీలాల్ స్టెల్లా వేణుగోపాల్ యుగంధర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిది : మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**మహాలక్ష్మి పథకం ఘన విజయం -- రూ.10,000 కోట్ల పొదుపుతో మహిళలకు ఆర్థిక బలం**

**కుషాయిగూడ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 31 మార్చ్ (జన సముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో పరిధిలోని ఈసీఐఎల్ బస్టాండ్‌లో మహాలక్ష్మి ప్రయాణ పథకం భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త మార్పుకు నాంది పలికింది. మహిళా సాధికారతను లక్ష్యంగా ప్రారంభమైన ఈ పథకం ద్వారా మహిళలు చెల్లించాల్సిన రవాణా ఛార్జీలు మొత్తంగా రూ.10,000 కోట్ల మార్కును చేరుకోవడం విశేషం.ఈ సందర్భంగా కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, గతంలో నెలకు రూ.1,500 నుండి రూ.2,500 వరకు ఖర్చు చేసే సామాన్య, మధ్యతరగతి మహిళలు, విద్యార్థినులు, కూలీలు ఇప్పుడు ఆ మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ



పొదుపు రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్లకు చేరడం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శనమని పేర్కొన్నారు.

మాజీ కార్పొరేటర్ బొంత శ్రీదేవి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. పథకం రాకముందు 40 శాతం ఉన్న మహిళల వాటా ప్రస్తుతం 67 శాతానికి పైగా పెరిగిందని, ప్రతిరోజూ సగటున 35 లక్షలకుపైగా మహిళలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఎంఎఫ్ఎన్ కీర్తి కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, రాజేష్ నాయుడు, వెల్ఫేర్ మెంబర్ రాములు, మహేందర్ రెడ్డి, ఎస్బీఐ భగవంతం, డ్రైవర్ ఉపేందర్, కండక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి అవుతుంది అన్నందుకు ఆడపిల్లలపై అమానుషంగా దుర్భాషలాడటం ఘోరమైన చర్య…

**బీసీ గురుకుల ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

**సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.**

**దామరచర్ల మండలం.మార్చి 31.(జనసముద్రం న్యూస్):**

దామరచర్ల బీసీ మహిళా గురుకుల పాఠశాల విద్యార్థునులు కడుపునిండా అన్నం పెట్టమన్నందుకు కనికరం చూపాల్సింది పోయి రాత్రివేళలో ఉన్న ఉపాధ్యాయురాలు ఆడపిల్లలపై దుర్భాషలాడి మోకాళ్ళపై నుంచోబెట్టి నియంతలాగ వ్యవహరించిన ఉపాధ్యాయురాలనీ తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు,బీసీ మహిళ గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి అర్ధాకలితో ఉన్న విద్యార్థునులపై జరిగిన అమానుష ఘటన గోరం అని పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు,విద్యార్థులకు ప్రభుత్వం అందించే లెక్కల ప్రకారం గుడ్లు,చికెన్,పండ్లు ఇక్కడి పిల్లలకు గత 20 రోజుల నుంచి అందకపోవడం అవి కాస్త పక్కదారి పట్టడంతో ఆవేదన వ్యక్తం చేసి ప్రశ్నించిన పిల్లలపై ఘోరంగా దుర్భాషలాడి మోకాళ్లపై నుంచో పెట్టడం క్రూరమైన



చర్య అని తక్షణమే మెనూ ప్రకారంగా నిరుపేద విద్యార్థులకు అందవలసిన ఆహారం అందించాలని బీసీ గురుకుల ఘటనపై విచారణ జరిపించి దుర్భాషలాడిన ఉపాధ్యాయురాలుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 31, 2026: తెలంగాణ





రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్వర్క్ లను అభివృద్ధి చేయాలి

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 31, 2026:



ప్రభుత్వ, ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్, టి – ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నెట్వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని, మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ, డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ, టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ, ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ, భారత్ నెట్ ఇన్రా వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 31, 2026: మంచిర్యాల



జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 180 యూనిట్లు, ఈ. వి. త్రిచక్ర వాహనం (సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 89 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 100 శాతం కార్పొరేషన్ రాయితీ కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక పథకాలలో 70 శాతం కార్పొరేషన్ రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 2 లక్షల 40 వేల రూపాయలతో 96 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ / టామ్ కామ్/ ప్రధానమంత్రి అజయ్ పథకాల క్రింద జాతీయస్థాయి శిక్షణ సంస్థల ద్వారా వేతన ఉపాధి కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి), వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సం.లు, వ్యవసాయ పథకాలకు 21-60 సం.లు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచడానికి కనీసం 10 గుంటల సాగునీటి సౌకర్యం ఉన్న సొంత/కౌలు భూమి కలిగిన షెడ్యూల్డ్ కులముల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీ లోగా వాదీవీమా పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత మండలం/మున్సిపాలిటీ కార్యాలయాలలో సమర్పించాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

**•జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్**

**•మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి- 31





ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.

మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.

పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదనరాజు, మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు అందక కోర్ర తండా ప్రజల అవస్థలు

**•జనసేన పార్టీ సినియర్ నాయకులు కొర్ర చందు నాయక్ కు కోర్ర తండా గ్రామ ప్రజల విజ్ఞప్తి**

జన సముద్రం న్యూస్ మర్చి 31. దేవరకొండ. జిల్లా. నల్గొండ





దేవరకొండ పట్టణం కోర్ర తండా గ్రామపంచాయతీ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు రాక అవస్థలు పడుతున్న కొర్ర తండ ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు నెల కిందట పైపులు పగిలిపోయాయని చెప్పడం జరిగింది గ్రామ సర్పంచి మాట కూడా వినని అధికారులు ఈ విషయం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ తెలియజేయగానే స్పందించి వెంటనే ఎంపీడీవోకు ఫిర్యాదు ఇవ్వగా మిషన్ భగీరథ నీళ్లు అతి త్వరలో అందిస్తామని చెప్పడం జరిగింది కానీ ఇప్పటికి వారం గడిచిన మిషన్ భగీరథ నీళ్లు అందక అవస్థలు పడుతున్న ప్రజలు వెంటనే అధికారులు ఈ విషయంపై స్పందించి సమస్యని పరిష్కరించకపోతే గ్రామ ప్రజలు వందల మందితో బిందెలు తీసుకొచ్చి రోడ్డుపైన ధర్నా నిరసన నిర్వహించాల్సి వస్తుందని అధికారులకు చందు నాయక్ హెచ్చరించారు

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 31, 2026:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ నస్పూర్ పరిధిలోని తాళ్లపల్లి, సింగాపూర్, గుత్తేదారుపల్లి ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పర్యటించి పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి . చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న బయో మైనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఈ ప్రాంతంలో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాళ్లపల్లి, సింగాపూర్ రిహాబిలిటేషన్, రీ సెటిల్మెంట్ కాలనీలో సందర్శించి పారిశుధ్య




పరిస్థితులు, మురుగు కాలువ వ్యవస్థ నిర్వహణ పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని, డివిజన్ పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకున్నారు. రుణాల మంజూరు విషయంలో తలెత్తిన ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,



గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడగా బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, గృహ జ్యోతి ఇతర సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకొని పథకాల నిర్వహణలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న టేకుర్తిలో గ్రామసభ

**•అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రధాన ధ్యేయం**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మార్చి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం లోని టేకుర్తి గ్రామంలో ఏప్రిల్ 2న గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టేకుర్తి గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని సర్పంచి తెలిపారు. అభివృద్ధి పనులు ప్రధాన సంక్షేమ పథకాలు ప్రధాన ధ్యేయంగా గ్రామసభలో చర్చించనున్నట్లు పాలకవర్గాలు తెలిపాయి. ఇట్టి గ్రామ సభకు పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళా



సంఘాలు, రైతులు, పథక లబ్ధి దారులు, యువత పెద్ద ఎత్తున హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని పెండింగ్ సిసి రోడ్ల పనులు, శంకుస్థాపనలు, డ్రైనేజీ కాలువల మరమ్మత్తులు, వీధిలైట్లు, వాడవాడనా సీసీ కెమెరాలు, ఏర్పాట్లు చేసే దిశగా పాల్గొన్న అడుగులు వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్




సిలిండర్ పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు అల్పాహార పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు అంశాలను గూర్చి చర్చించనున్నట్లు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**జనసముద్రం న్యూస్ మార్చి:31**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలను ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ను మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు 37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మీర్జా కమల్సా బేగ్ 37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై వంక రామరాఘవయ్య అలాగే 36 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు లు ను మంగళవారం నాడు పదవీ విరమణ పొందడం జరిగింది.



పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం యోగా ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు

ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ఎంటిఓ సుధాకర్ వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ వివాదాల్లో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు: లోకేశ్

అమరావతి: వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చేవారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ పార్టీ నేతలకు సూచించారు. అక్కడి నుంచి వచ్చిన అవకాశవాదులు పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. కష్టసమయంలో పార్టీని అంటిపెట్టుకున్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో ఆయన సమావేశమయ్యారు. "రెవెన్యూ వివాదాల్లో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాకు పాల్పడినా, బెదిరింపులకు దిగినా, పార్టీకి నష్టం కలిగించేలా ప్రవర్తించినా.. అధినేత ఉపేక్షించరు.



పెండింగ్ నామినేటెడ్ పదవుల భర్తీని త్వరగా పూర్తి చేయాలి. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉండాలి" అని లోకేశ్ పార్టీ నేతలకు సూచించారు.

# బాలల సదనము, సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి :

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 31**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి శాలిని షాకెల్లి మంగళవారం సబ్ జైల్ మరియు బాలల సదనము(బాలుర)లను ఆకస్మిక తనిఖీ చేశారు.?ముందుగా సబ్ జైలును సందర్శించిన కార్యదర్శి జ్యూడిషల్ నిర్బంధం లో ఉన్నటువంటి మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. జైలులో వారికి అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.?న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ప్రభుత్వ బాలల సదనాన్ని సందర్శించి, పిల్లలతో కాసేపు గడిపారు. పిల్లలకు అందిస్తున్న విద్యాబోధన, పౌష్టికాహారం మరియు భద్రతపై ఆరా తీశారు.



వంటశాల మరియు నివాస గదులను పరిశీలించి, పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని సూచించారు.

పిల్లల మానసిక వికాసం కోసం క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారి ఉజ్వల భవిష్యత్తుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుంజా ధర్మా, పొడియం బాలరాజు నియామకం.





**తెలంగాణ వార్త మార్చి 31 జిల్లా స్టాపర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గాన్ని బలోపేతం చేసే క్రమంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కుంజా ధర్మా, పొడియం బాలరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారికి, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి మరియు జిల్లా నాయకులకు, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీ విస్తరణలో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కృషి చేస్తూ, బీజేపీ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తామని పేర్కొన్నారు.

# కలెక్టర్ హాల్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ సమావేశం

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన దేపంగి వెంకటరమణ (మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి) డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏప్రిల్‌లో జరగనున్న కార్యక్రమాలపై చర్చించేందుకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై కీలక విషయాలు చర్చించబడినట్లు సమాచారం.

# ప్రముఖ పర్యావరణ ప్రేమికులు లయన్ డా, గోళ్ళ భూపతి రావు,జె. వి. చంద్రశేఖర్ లను సన్మానించి న పాకాల దుర్గాప్రసాద్.

**జన సముద్రం న్యూస్ మార్చి 31 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

పర్యావరణ ప్రేమికులు అయిన డా. గోళ్ల భూపతి రావు మరియు జె. వి. చంద్ర శేఖర్ లను వారు చేస్తున్న పర్యావరణ హితమైన కార్యక్రమాలు మొక్కలపెంపకం , వాటిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, నీటి నిల్వలు అటవీ శాఖ లో అవేర్నెస్ ప్రసంగాలు మరియు వివిధ సేవా కార్యక్రమములు కు గాను డా. గోళ్ళ భూపతి రావు మరియు జె. వి. స్ చంద్ర శేఖర్ లను పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ శాలువాతో సత్కరించి అభినందిం చారు.



# గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి,

- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 31, 2026:**





ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు/వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామసభలు/వార్డు సభల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని, ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలు మొదటగా తెలంగాణ గీతంతో ప్రారంభించి, సంబంధిత సర్పంచులు, కౌన్సిలర్లు/కార్పొరేటర్ల ప్రారంభ ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో సంబంధిత గ్రామ/వార్డు ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సభలలో ప్రజలతో మాట్లాడించాలని, గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి జిల్లాలో కళాకారులు అందుబాటులో ఉన్నారని, వారి ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇకపై మ్యానువల్ టోకెన్ల జారీ ఉండదని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక రవాణాను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, సంబంధిత ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి::

- జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి.31**





మహబూబాబాద్ పట్టణ పరిధిలో పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మహబూబాబాద్పట్టణంలోని మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్ధవంతంగా రూపొందించి అమలుచేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలికసదుపాయాల కల్పన, పారిశుద్ధ్యనిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకుప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారుప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా వార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మునిసిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం, రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి రమేష్, వైస్ చైర్పర్సన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం విజవంతం

- తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10.000 కోట్ల రూపాయలు ఆదా :ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్
- దేవరకొండ డిపో పరిధి బస్సులలో 2.64 కోట్ల ప్రయాణాలకు గాను రూ.142 కోట్లు ఆదా

**జన సముద్రం న్యూస్ మార్చి 31 దేవరకొండ. జిల్లా. నల్గొండ**





ప్రజాపాలన ప్రగతి పథం అనే నినాదంతో ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి పది వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా నేడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ దేవరకొండ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తూ, తమ దైనందిన అవసరాలను సులభంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు.మహిళల సాధికారత దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని, ఈ పథకం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు.ఇకపై కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు

అనంతరం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందిన మహిళలను ఆయన శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఆర్.ఎం (ఏం) నల్లగొండ భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని వా రి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గం లో అభివృద్ది పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు

**జనసముద్రం జగిత్యాల నియోజకవర్గం ( మార్చి 31)**

జగిత్యాల నియోజకవర్గం లో అనేక వంతెనలు చెడిపోయినాయి. అదేవిధంగా రామాజీపేట, రాయికల్, పెంబట్ల బ్రిడ్జ్ ల పని పూర్తి అయినా గాని వాటి అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదు అని. పలు చోట్ల రోడ్లు రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఉందనీ,నూతన రోడ్లు కూడా మంజూరు ఇప్పించాలని సారంగాపూర్ పోతారం,జగిత్యాల పోతారం, అంతర్గం నూతన రోడ్లు కావాలని నూతనంగా కొన్ని బ్రిడ్జ్లు గోవిందపల్లి బ్రిడ్జ్, నర్సింగ పూర్ బ్రిడ్జ్, పెరకపల్లి బ్రిడ్జ్, లో లెవెల్ బ్రిడ్జి లు రాయికల్ సారంగాపూర్ మండలంలో బ్రిడ్జి లు ఉన్నాయి,కొత్త వాటికి టెండర్ పిలవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గారు ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ గారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.



## చలకాని వెంకట్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన

- తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 31**



మహబూబాబాద్ జిల్లా

తెలంగాణ స్టేట్ హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన చలకాని వెంకట్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న పాల్గొని వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక పెద ప్రజాల గోంతుక ను గెలుచుకున్న న్యాయవాదులకు కృతజ్ఞతలతో శుభాకాంక్షలు తెలిపారు

## మహేశ్వరం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుగా కటికెల మహేందర్ ముదిరాజ్






**జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిది:**

మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా మహేశ్వరానికి చెందిన కటికెల మహేందర్ ముదిరాజ్ ను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎన్నుకొన్నారు. మంగళవారం మహేశ్వరం పోతర్ల సంగయ్య యాదవ్ కన్వెన్షన్ హాల్ బి ఆర్ ఎస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ కార్యకర్త సమావేశం బి ఆర్ ఎస్ నాయకులు అధ్యక్షతన నిర్వహించారు. మహేశ్వరం నూతన వివిధ కమిటీలను ఎన్నుకున్నారు.

యూత్ అధ్యక్షుడిగా బహదూర్ గూడెం పవన్.బీసీ సెల్ అధ్యక్షుడిగా మిద్దింటి సురేష్ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దందు పెంటయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మునావత్ బాలు నాయక్ రైతు సంఘం అధ్యక్షుడిగా పోల్కం కృష్ణయ్యకమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, స్వర్ణగంటి ఆనందం,ఉప సర్పంచ్ జొరల రమేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య, కడమోని ప్రభాకర్, వార్డు సభ్యులు రేవెల్లి చంద్రమౌళి, స్వర్ణగంటి సంజీవ,ఆకుల వీరబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ఇంటి దొంగతనం -- బంగారం, వెండి నగలు అపహరణ





**ఎల్కతుర్తి, మార్చి 31:**


ఎల్కతుర్తి మండలంలోని ఎలవర్తి గ్రామంలో దొంగతనం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నరిగె సంధ్య (40), కూలి కార్మికురాలు తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 31వ తేదీ ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఆమె తన చిన్న కుమారుడితో కలిసి గ్రామీణ బ్యాంకుకు వెళ్లేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరింది.

అనంతరం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళం పగలగొట్టబడినట్లు గమనించింది. భయంతో గట్టిగా అరవడంతో పక్కింటివారు జింపాల భాస్కర్, ఓంపాల రాజయ్య అక్కడికి చేరుకున్నారు. ఈలోగా పనికి వెళ్లిన ఆమె భర్త నరిగె రవి కూడా ఇంటికి చేరుకున్నారు.

అందరూ కలిసి ఇంటి లోపలికి వెళ్లి చూడగా, బీరువా తాళం కూడా పగలగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి నగలు మరియు నగదు అపహరించబడినట్లు గుర్తించారు. దొంగలు సుమారు 9.84 గ్రాముల బంగారం, 214.100 గ్రాముల వెండి వస్తువులు, అలాగే రూ.20,000 నగదును దొంగిలించినట్లు బాధితురాలు తెలిపింది.

సమాచారం అందుకున్న వెంటనే ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీంను పిలిపించి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు దొంగలను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

## తిరుమల ఘాట్‌రోడ్డులో బీటీ పనులు.. తితిదే కీలక సూచన



తిరుమల: శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల మొదటి ఘాట్ రోడ్డు (తిరుమల నుంచి తిరుపతి వెళ్లే కనుమ దారి)లో బీటీ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు మరింత అప్రమత్తంగా వాహనాలను నడపాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విజ్ఞప్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఘాట్ రోడ్డును మూసివేయకుండా నిర్దేశించిన సమయాల్లో మాత్రమే పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపింది. దర్శనానంతరం తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయం, తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లకు వెళ్లే భక్తులు ముందస్తుగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. కనీసం గంట ముందుగానే ప్రయాణం ప్రారంభించాలని చెప్పింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,ఏప్రిల్,01,2026

## ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులు వృత్తిపరమైన విద్య కారంపూడి విద్యార్థులకు సమ్మర్ ఇంటర్న్‌షిప్




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 31**

పల్నాడు జిల్లా కారంపూడి లోని ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులు వృత్తిపరమైన విద్యలో భాగంగా ఎలక్ట్రానిక్స్ ట్రేడ్‌లో 10 రోజుల సమ్మర్ ఇంటర్న్‌షిప్‌ను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం వృత్తి ఉపాధ్యాయులు బిఆర్. వెంకటేశ్వర్లు నాయక్ లి మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతోంది.
ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని జీసీడీవో డి. రేవతి మరియు జిల్లా సమన్వయకర్తలు పి. ప్రవీణ్ నాయక్, కె. వరలక్ష్మి పర్యవేక్షిస్తున్నారు.
విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం పెంపొందించడానికి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సాధించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. విద్యార్థులు కూడా ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా ఎలక్ట్రానిక్స్ రంగంలో అనుభవాన్ని పొందుతూ, తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు వృత్తి విద్యను మరింత బలోపేతం చేస్తాయని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## మదనపల్లె మణప్పురం రితి జువలర్స్ లో భారీ మోసం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 31 మార్చి :**

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని మణప్పురం రితి జువెలరీస్ దుకాణంలో భారీ మోసం వెలుగు చూసింది. తరుగు, కూలి లేకుండా తక్కువ ధరకే బంగారం ఇస్తామని నమ్మ బలికి అమాయక ప్రజలు, వినియోగారులు, ఖాతాదారుల చెంత రూ. కోట్లల్లో డబ్బులు వసూలు చేసిన మేనేజర్ సూరజ్ పరారవడం సోమవారం రాత్రి స్థానికంగా తీవ్ర కలకం రేపింది. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న మణప్పురం రితి జువెలరీస్ లో కేరళకు చెందిన సూరజ్ మేనేజర్ గా పని చేసేవాడు. ఈ క్రమంలో మణప్పురం జువెలరీ సమస్థ వినియోగదారులకు ఆకర్షణీయమైన పథకాలను ప్రవేశపెట్టింది. తరుగు, కూలీ లేకుండానే బంగారం ఇస్తాం అంటూ ఊదరగొట్టి. చీటీల రూపంలో నెల నెల సాధారణ ప్రజలు, ఖాతాదారులు, వినియోగదారుల నుండి డబ్బులు వసూలు పథకంలో పట్టణంతో పాటు జిల్లాలోని అనేక మందిని చేర్పించినట్లు తెలసింది. వీరి దగ్గర డబ్బు ప్రోగుచేసిన మేనేజర్ సూరజ్ పైకం మెత్తాన్ని ఐడీల ద్వారా దొంగ రసీదులు తయారుచేసి తన సొంత అకౌంటుకు వేయించుకున్నట్లు సమాచారం. ఇలా సుమారు రూ.2.5 కోట్లకుపైగా వినియోగదారుల డబ్బులు దారి మల్లించి ఇటీవల సూరజ్ సమస్థకు కూడా బురిడికొట్టించి పరారయ్యాడు చీటీల కంతులు తీరిన బాధితులు, చీటీలు కట్టిన వారు క్యూ కడుతున్నావారికి యాజామాన్యం నుంచి ఎలాంటి భరోసా దక్కలేదు. దీంతో బాధితులు ప్రస్తుతం పనిచేస్తున్న మేనేజర్ మోహన్ ను నిలదీశారు. తాము సూరజ్ చేతిలో మేసపోయామని మాకు సమస్తే డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. తాము సమస్థను చూసి పెట్టుబడి పెట్టామని తమకు సమస్తనే పూచిపడి ఎప్పట్లోగా ఇస్తారో తెల్చాల్చి ఉందని నిలదీచారు. సమస్త మేనేజర్ నుంచి సమాధానం రాకపోవడంతో బాధితులు సమస్త ఎదుట నిరసనకు దిగి ఆందోళన చేశారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై మదనపల్లిలో వైఎస్ఆర్సిపి రౌండ్ టేబుల్ సమావేశం

**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, 31 మార్చి :-**



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కూటమి ప్రభుత్వం నిలిపివేసిన నేపథ్యంలో మంగళవారం మదనపల్లెలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు తంబళ్లపల్లి శాసనసభ్యుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం కాకుండా పక్కనున్న నియోజకవర్గాల నుంచి కూడా వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌లో తృటిలో తప్పిన పెనుప్రమాదం




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 31 మార్చి :-**

తిరుపతిబెంగళూరు జాతీయ రహదారిపై మదనపల్లి పట్టణంలోని ఎస్టేట్ కరెంట్ ఆఫీస్ సమీపంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. కాన్వాయ్‌లో ఉన్న మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొనడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో మూడు వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. కాన్వాయ్‌లో ఉన్న మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు, వైసీపీ మదనపల్లి రూరల్ మండల పార్టీ పరిశీలకుడు హర్షవర్ధన్ రెడ్డి ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ వాహనం కూడా తీవ్రంగా దెబ్బతింది. మదనపల్లి లో జరిగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశానికి వస్తున్న సమయంలో జరిగింది.

## కోర్టుకు హాజరైన నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, మార్చి 31;**




నరసరావుపేటలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు మంగళవారం నరసరావుపేట కోర్టుకు హాజరయ్యారు.
ఒక కేసుకు సంబంధించి కోర్టు విచారణలో పాల్గొన్నట్లు సమాచారం. అరవింద్ బాబు కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరై తన వాదనలు వినిపించినట్టు తెలుస్తోంది.
ఈ సందర్భంగా ఆయనతో పాటు న్యాయవాదులు కూడా హాజరయ్యారు. కేసు వివరాలు పూర్తిగా వెలుగులోకి రావాల్సి ఉంది. స్థానికంగా ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.
కోర్టు పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు కోర్టు వద్దకు చేరుకున్నారు. విచారణ అనంతరం అరవింద్ బాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కేసు తదుపరి విచారణ తేదీపై కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## మోహిని అలంకారంలో పల్లకిపై విహరించిన కోదండరాముడు భక్తులకు కనువిందు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 31:**

రెండు అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా5 రోజు మంగళవారం ఉదయం స్వామివారు మోహిని అలంకారంలో పల్లకిపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఈ వాహనసేవ భక్తి భావంతో వైభవంగా జరిగింది. భజన బృందాల హారతులు, కోలాటాల మధ్య స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.
మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో ఎంతో రమణీయంగా వర్ణించబడింది. సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి అమృతం లభించినప్పుడు దానిని పంచుకునే విషయంలో కలహం చెలరేగుతుంది. ఆ కలహాన్ని నివారించి అసురులను మోహింపజేసి దేవతలకు అమృతాన్ని అందించేందుకు శ్రీహరి మోహిని రూపంలో అవతరించారు. తన భక్తులు కానివారు మాయకు లోనవుతారని, భక్తులు మాత్రం ఆ మాయను సులభంగా అధిగమించగలరని ఈ మోహిని రూపం ద్వారా స్వామివారు సూచిస్తున్నారని పురాణాలు తెలియజేస్తున్నాయి.
వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీటితో సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు.
ఈ రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా గరుడసేవ జరగనుంది.
ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లక్ష్మీ ప్రసన్న ప్రతిభ


**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,ఏప్రిల్1**




సెయింట్ జోసెఫ్ కళాశాలలో బి.ఏ సైకాలజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎన్.వి.వి.ఎస్. లక్ష్మీ ప్రసన్న, 28 మార్చి 2026న విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్.వై.కె. సహకారంతో నిర్వహించారు. విక్షత్ భారత్ యూత్ పార్లమెంట్ (వి.బి.వై.పి.) 2026 రాష్ట్ర స్థాయి పోటీలలో “50 ఏళ్ల ఎమర్జెన్సీ: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు“ అనే ఇతివృత్తం ప్రధానంగా ఉంది. ఇది పరిపాలన, సమాఖ్యవాదం మరియు ప్రజాస్వామ్య సామర్థ్యంపై దృష్టి సారిస్తుంది. ఈ ఇతివృత్తం కింద, పాల్గొన్నవారు సాధారణంగా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ సూత్రాలు మరియు పౌర విధులపై చర్చించారు. అంతకుముందు, ఫిబ్రవరి నెలలో విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలో లక్ష్మీ ప్రసన్న విజయం సాధించారు. ఇప్పుడు ఆమె రాష్ట్ర స్థాయి పోటీలో 5వ స్థానం సాధించింది.
లక్ష్మీ ప్రసన్న సాధించిన విజయాలకు గాను, ఎన్‌వైకె డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి, పీఆర్ఓ డా. పి. కె. జయలక్ష్మి, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఆమెను అభినందించారు.

## జక్కు శంకరరావు పదవి విరమణ

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ మార్చి తేది 31**

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి గిరిజనబాలికలఆశ్రమపాఠశాలప్రధానోపాధ్యాయుడు జక్కు శంకరరావు 34 సంవత్సరాల 9 మాసాల ఉద్యోగం చేసి మంగళవారం తమ యొక్క సాహు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో పర్యాటక పర్యాటక ప్రాంతమైన లంబసింగిలో పదవీ విరమణ కార్యక్రమం ఘనముగా జరుపుకున్నారు,
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జక్కు శంకరరావు మీడియాతో మాట్లాడుతూ పదవీ విరమణ నా యొక్క అదృష్టంగా భావిస్తూ గిరిజన ప్రాంతంలో విద్యాభ్యాసం విద్యార్థులకు సేవలందిస్తూ వారి ఉద్యోగాలకు ఎంతగానో సహాయపడుతూ సేవలు అందించగలిగానని ఆయన అన్నారు ,తన భార్య పిల్లలు కుటుంబ సభ్యులు ఎప్పుడు కూడా ఏనాడు కూడా కుటుంబ సమస్యల కోసం ఇబ్బంది పెట్టలేదని నా వృత్తి నాకు ధ్యేయంగా చూపించారని తెలియజేశారు,
మొట్టమొదటిసారిగా బంధ వీధిలో ఉపాధ్యాయుడిగా పనిచేసి తమ దగ్గర శిష్యుడు విద్య అభ్యసించిన రామచంద్ర తమత కూడా ఉన్నాడని ఇటువంటి శిష్యులలో చాలామంది విద్యార్థులు అనేక ఇతర దేశాల్లో కూడా ఉన్నతమైన స్థానంలో ఉన్నారని అన్నారు ,గిరిజన ప్రాంతంలో విద్యార్థులు చాలా మంచి పిల్లలని వారికి చెప్పే విధానంలో విద్యాభ్యాసం చెబితే అందరూ అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి పలువురు ప్రధానోపాధ్యాయులు వార్డునులు ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన దొడ్డవరం ఆదివాసీ మహిళలు


**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ మా ర్చి తేది 31**



అల్లూరి జిల్లా దొడ్డవరం కమ్యూనిటీ హాలుకు వెళ్ళె దారికి అడ్డంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం కూల్చివేస్తామని చెప్పిన దొడ్డవరం ఆదివాసీ మహిళలు అంతా పనే చేసారు.కొయ్యూరు మండలంలో గల మర్రివాడ పంచాయతీ, దొడ్డవరం గ్రామంలో గల కమ్యూనిటీ హాలు కు వెళ్లె దారికి అడ్డంగా గ్రామంలో నివశిస్తున్న గిరిజనేతరుడైనా తంటెపురెడ్డి వీర్రాజు, గిరిజనరాలు అయినా సాగెని సంధ్యరాణి ఇరువురు భార్యభర్తలు కలిసి గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు వెళ్లె దారికి అడ్డంగా శాశ్వతంగా ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే గ్రామస్తులు అడ్డుకున్నారు.దాంతో సాగెని సంధ్యరాణి గిరిజనరాలునని, తనకు దొడ్డవరంలో ఇంటి స్థలం కేటాయించాలని కలెక్టర్ ని గ్రీవెన్స్ లో కోరగా, కొయ్యూరు తహాశీల్ధార్ ఒక సెంట్ స్థలం కేటాయించి, పంచాయతీ కార్యవర్గం అనుమతితో రేకుల షెడ్డు కట్టుకోవాలని ఎండార్స్‌మెంట్ ఇవ్వగా, పంచాయితీ అమోదం గానీ, గ్రామసభ అమోదం కానీ లేకుండా యదావిధిగా కమ్యూనిటీ హాల్ కు అడ్డంగా శాశ్వతంగా ఇంటి నిర్మాణం చేపట్టగా, గ్రామస్తులు కూడా పాడేరు గ్రీవెన్స్ లో పిర్యాదు చేయగా ఆ నిర్మాణాన్ని ఆపాలని కొయ్యూరు ఎంపిడీఓకు ఆదేశించారు. దాంతో కొయ్యూరు తహసీల్దార్, ఆర్ఐ, విఆర్వో,పంచాయితీ కార్యదర్శి ఇరువర్గాల గ్రామ పెద్దలు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకుల ఆధ్వర్యంలో రాజీ కుదిర్చి సాగెని సంధ్యా రాణికి సెంట్ స్థలం కేటాయిస్తూ తీర్మానం చేసారు.ఆ సెంట్ స్థలం లో రేకుల షెడ్డు వేసుకోవాలని సూచించారు.కానీ తంటెపురెడ్డి వీర్రాజు, సాగెని సంధ్యరాణి యదావిధిగా కమ్యూనిటీ హాల్ కు అడ్డంగా ఇంటి నిర్మాణం మొదలుపెట్టారు.దాంతో సోమవారం కొయ్యూరు మండల గ్రీవెన్స్ లో దొడ్డవరం మహిళలు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నేతలతో కలిసి
కొయ్యూరు తహాశీల్ధార్, ఎంపీడీఓ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ లను కలిసి అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణం కూల్చివేయాలని లేదంటే మేమే కూల్చివేస్తామని మహిళలు తెలిపారు.
చెప్పినట్లే మంగళవారం సాయంత్రం అక్రమ నిర్మాణం కూల్చివేసారు. దాంతో గిరిజనేతరుడు పోలీస్ స్టేషన్ కు వెళ్ళి పిర్యాదు చేయడంతో ఎస్ఐ వచ్చి గ్రామస్తుల మీద కేసు నమోదు చేస్తానని చెప్పడంతో,గిరిజనేతరుడైనా తంటెపురెడ్డి వీర్రాజు చట్టాలకు వ్యతిరేకంగా నిర్మాణం చేస్తుంటే ఎంపిడీఓ గానీ తహసీల్దార్ గానీ ఎస్ఐ కానీ ఎందుకు చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ ఘటనపై కేసులు పెడితే రాష్ట్రస్థాయి ఆదివాసీ సంఘాలు కూడా గట్టిగా స్పందించిడానకి సిద్ధంగా ఉన్నారని,ఆదివాసీ చట్టాలు ఉల్లంఘన జరుగుతుంటే అధికారులు పట్టించుకోకపోతే ఆదివాసీలే తమ చట్టాలను రక్షించుకొంటారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు అన్నారు.

## కాలం చెల్లిన డ్రింక్స్ విక్రయం ఆరోపణలు అమృత బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారిణి ఆకస్మిక తనిఖీ

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:31**




తూర్పుగోదావరిజిల్లా అనపర్తిలోని అమృత బేకరీపై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారిణి సుప్రియ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
పీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదు మేరకు కాలం చెల్లిన శీతల పానీయాలు విక్రయిస్తున్నారన్న ఆరోపణలపై సోమవారం బేకరీలో సోదాలు చేపట్టారు.
ఈ తనిఖీలలో భాగంగా బేకరీలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, శీతల పానీయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఉత్పత్తిపై ఎక్స్‌పైరీ తేదీ స్పష్టంగా ఉండాలని అధికారిణి సూచించారు.
తనిఖీల సమయంలో ఎక్స్‌పైరీ ముగిసిన శీతల పానీయాలు లభించలేదని తెలిపారు.
అయితే నాణ్యతపై అనుమానంతో మోతీచూర్ లడ్డూ నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. నివేదికఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.
అదేవిధంగా అమృత బేకరీ యాజమాన్యానికి ఇంప్రూవ్‌మెంట్ నోటీసు జారీ చేసి, అందులో పేర్కొన్న నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.
ప్రతి వినియోగదారుడు కొనుగోలు చేసే ముందు ఉత్పత్తులపై ఎక్స్‌పైరీ తేదీ పరిశీలించడం తప్పనిసరి అని, అవసరమైతే విక్రేతను ప్రశ్నించడం వినియోగదారుడి హక్కు అని స్పష్టం చేశారు.
ఇలాంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలం చెల్లిన శీతల పానీయాల విక్రయంపై ఫిర్యాదు చేసిన చిన్నారి కృష్ణ సాయి కౌశిక్ను అధికారిణి ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతి పల్లెలో స్వేచ్ఛాయుత వాతావరణమే లక్ష్యం

- సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నిఘా ఎప్పటికీ ఉంటుంది
- ఫ్యాక్షన్ గొడవలు లేని గ్రామాలే అభివృద్ధికి నిలయం
- పల్నాడు జిల్లా డీఎస్పీ వెంకటరమణ వెల్లడి



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 31;**
పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని మిర్యాల గ్రామంలో మంగళవారం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
గురజాల డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు, ప్రతి మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాలలో ఈ కార్డెన్ సెర్చ్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని రాష్ట్ర మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లా డిఎస్పి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అలాగే ప్రజలు ఎటువంటి ఫ్యాక్షన్ గొడవలు లేని స్వేచ్ఛాయుత జీవితం గడపాలని, అలాంటి గ్రామాలే అభివృద్ధిలో ముందు ఉంటాయని, ఆ దిశగా ఉన్నత అధికారులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసిన శ్రీనివాసరావు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 31;**
పల్నాడుజిల్లా మాచర్లనియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వెల్దుర్తి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా వారిద్దరు దిగిన ఫోటోలు నెట్లో హల్చల్ చేస్తున్నాయి.

# స్మశాన వాటికకు కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలి





**తర్లుపాడు మార్చి 31 (జనసముద్రం న్యూస్)**
సీతానాగులవరం గ్రామంలో ఉన్న ముస్లిం స్మశాన వాటికకు కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ మండల ఎంపీడీవో, తాసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించారు. కాంపౌండ్ నిర్మాణం పూర్తయితే కబ్జాదారుల నుండి స్మశాన వాటిక భూమికి రక్షణ లభిస్తుందని తెలిపారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, 2023లో గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా 22/3 సర్వే నంబర్లో 13 సెంట్ల భూమిని ముస్లిం స్మశాన వాటికకు కేటాయించారని గుర్తుచేశారు. ఆ స్థలంలో ఇప్పటికేఖననకార్యక్రమాలుజరుగుతున్నాయని తెలిపారు. అయితే కొంతమంది వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్,,గొల్లపల్లి సుబ్బారావు స్మారక భవనం ప్రారంభోత్సవం పెద్ద సంఖ్యలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు




**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్1**
ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు మాజీ అధ్యక్షులు గొల్లపల్లి సుబ్బారావు మూడవ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు భవనం ప్రారంభోత్సవం 76వ వార్డు స్వతంత్ర నగర్ లో సాయంత్రం 4.30 గంటల సమయంలో సాంస్కృతి కార్యక్రమాలతో మొదలవుతుంది జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు 64 వ వార్డు
యారాడ,గంగవరం నుండి 88వ వార్డు పెద్ద నరవ వరకు ఉన్న జివిఎంసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ వర్కర్లకు & అన్ని సెక్షన్ లో ఉన్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు జోన్ బాధ్యులు కార్యదర్శి గొలగాని అప్పారావు పిలుపునిచ్చారు.

# కృష్ణా జిల్లా పరిషత్తు సీఈఓగా డాక్టర్ జె. అరుణ బాధ్యతల స్వీకరణ



**జనసముద్రం న్యూస్ మచిలీపట్నం, ప్రతినిధి మార్చి 31.**
కృష్ణా జిల్లా పరిషత్తు నూతన ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి (సీ.ఈ ఓ.)గా డాక్టర్ జె. అరుణ బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఆమె బాధ్యతలు చేపట్టారు.
ప్రస్తుతం డాక్టర్ జె. అరుణ జిల్లా పంచాయతీ అధికారిణి (డి.పి.ఓ.) గా విధులు నిర్వహిస్తుండగా, ప్రభుత్వం ఆమెను జిల్లా పరిషత్తు సీఈఓగా అదనపు బాధ్యతలను అప్పగించింది. గతంలో గ్రామాల సమగ్ర అభివృద్ధిలో ఆమె చూపిన ప్రతిభకు గాను ప్రభుత్వం నుంచి ఉత్తమ అధికారిణి అవార్డును కూడా అందుకున్నారు.
**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..**
జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ఉద్యోగుల సహకారం అవసరమని కోరారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమెకు జిల్లా పరిషత్తు కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 31 ద్వారకాతిరుమల.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకా తిరుమల మండలం జి కొత్తపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ సోమవారం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం మెనూ ప్రకారం రోజూ భోజనం అందిస్తున్నారా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులనుతో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, జి.కొత్తపల్లి పాస్ చైర్ పర్సన్ రేగంటి రాంబాబు, సర్పంచ్ కస్సే శ్రీహరి, మాజీ సర్పంచ్ రేగంటి వెంకటేశ్వరరావు, ఎన్డీఏ కూటమి నాయకులు , కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్ట్ గాడిపర్తి ని పరామర్శించిన పలువురు జర్నలిస్ట్ నేతలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 31;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గానికి చెందిన ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ నెల 26వ తేదీన జరిగిన ఈ ప్రమాదంలో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. ప్రస్తుతం ఆయన తన నివాసంలో కోలుకుంటున్నారు.
శ్రీనివాసరావును సోమవారం పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, ఏపీయూడబ్ల్యూజే (ఫ్యాఖఔజే)జిల్లా కార్యదర్శి పుల్లంశెట్టి నాగరాజు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మస్తాన్ వలి,జర్నలిస్ట్ హరీష్ తదితరులు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీనివాసరావు త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. అనంతరం ఐజేయూ తరఫున ఆయనకు 'భాగ్యప్రసాదాన్ని' (తిరుమల లడ్డూ ప్రసాదం) అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతిచెందిన బాబి కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ అండ కుతుకులూరులో మానవత్వానికి నిదర్శనం, రూ.1.90 లక్షల సహాయం




**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:31**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి మండలం కుతుకులూరు కూటేశ్వర కాలనీకి చెందిన మేడవరపు బాబి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బాబి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.
బాబికి భార్యతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు ఉండటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని గుర్తించిన కుతుకులూరు గ్రామ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు దాతలు మానవత్వంతో ముందుకు వచ్చారు. కుటుంబానికి అండగా నిలిచేందుకు మొత్తం రూ.1,90,000 ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ మొత్తంలో రూ.1,80,000ను ముగ్గురు పిల్లల పేర్లపై ఒక్కొక్కరికి రూ.60,000 చొప్పున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. మిగిలిన రూ.10,000ను తక్షణ అవసరాల కోసం నగదుగా కుటుంబ సభ్యులకు అందించారు.
ఈ సందర్భంగా పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలను, పార్టీ శ్రేణులను సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందించారు.

# డివిజన్ లో సీతానగరం 3వ స్థానం

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 31/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం ఇంటి పన్ను వసూళ్లలో డివిజన్ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఈవోపీఆర్డీ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 82 శాతం వసూళ్లు పూర్తయ్యాయి. చినకొండేపూడి, బొబ్బిలంక, ఉండేశ్వరపురం, ములకలంక, జాలముడి, మరియు సింగవరం మొత్తం ఆరు పంచాయతీలు వంద శాతం వసూళ్లతో ఆదర్శంగా నిలిచాయని మూర్తి పేర్కొన్నారు.

# నేటి నుంచి 'వికసిత్ భారత్ -జి రామ్ జీ' పనులు ప్రారంభం



**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 31/జనసముద్రం న్యూస్ :**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి 2026-27 సంవత్సరానికి గాను వి బి జి రామ్ జి రోజ్ గార్ అజీవికా మిషన్ పనులను పండుగ వాతావరణంలో ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారని, ఈ మేరకు ఎంపీడీవో ఎం భారతి ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 125 రోజుల వేతన ఉపాధి కల్పన, నిర్ణీత సమయంలో వేతనాలు, ఆలస్యమైతే పరిహారం చెల్లింపు, గ్రామ సభల ద్వారా పనుల ఎంపిక మరియు అన్ని పథకాల అనుసంధానం, పనుల నిర్వహణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని, జాబ్ కార్డు ఉన్న కుటుంబాలన్నీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# ప్రధాన రహదారి దుస్థితి రెండు పంచాయతీల ప్రజలు అవస్థలు.



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చితేది31**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, బంగారంపేట పంచాయతీ నుండి అంతడా పంచాయతీ పరిధిలోని గ్రామాలను కలుపుతూ నిర్మించిన ప్రధాన రహదారి దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ఈరహదారిపై ప్రయాణం చేయడం నరకయాతన గామారిందనిస్థానికులు వాపోతున్నారు.
రోడ్డంతా గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటోలు, బైకులు, ఇతర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరదేశి పాకాల నుండి బంగారంపేట మీదుగా అంతడ వరకు ప్రయాణం చేయాలంటే భయమేస్తోందని రెండు పంచాయతీల ప్రజలు చెబుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం ముఖ్య అతిథులు చల్లా లక్ష్మీకర్ రెడ్డి, చల్లా విజయ భారతి రెడ్డి దంపతులు

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చ్ 31**
**(నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ ప్రతినిధి పాణ్యం లోకేష్ బాబు)**
ఆంధ్రప్రదేశ్ వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు పట్టణం నివాసులు వాస్తవ్యులు శేషగిరి నాగేశ్వరరావు, శ్రీదేవి దంపతుల కుమారుడు శేషగిరి సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా 31-03-2026 మంగళవారం మధ్యాహ్నం 12 :30,గంటల నుండి రాత్రి8 :00 గంటల వరకు అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం అన్నసంతర్పణం జరిపించారు సాయి మనోజ్ సోదరుడు, ప్రణీత్, మరియు తల్లి దండ్రులు శ్రీదేవి, నాగేశ్వరరావు దంపతులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు మధ్యాహ్నం మరియు రాత్రి ప్రత్యేక అన్నసంతర్పణం జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం చైర్మన్ స్వామి, వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ ఆధ్వర్యంలో అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించారు ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు ఆ దారిన వెళ్లి బాటసారులు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు చుట్టుపక్క ప్రాంతాలలోని ఒక్క పూట భోజనానికి ఇబ్బంది పడే ప్రతి ఒక్కరూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్నారు సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు మరియు పెళ్లి రోజులకు మరియు ఏఇతరశుభకార్యాలకైనాఅన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా ప్రత్యేక దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని ఆశ్రమం మేనేజర్ రఘురామయ్య క్రింది ఫోన్ నెంబర్లను వెల్లడించారు
9703105755,9440883354,9030068619 ,7382868619,8501005384,789360390 1,984839152,8919311024.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఉచిత మొబైల్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**జనసముద్రంన్యూస్,మాచర్ల, మార్చి 31 ;**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 31.0 3. 2026 మంగళవారం మధ్యాహ్నం 1 గంటలకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మొబైల్ కూలింగ్ ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మరియు శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఉచిత మొబైల్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా మాట్లాడుతూ వేసవిలో ప్రజల, ముఖ్యంగా బాటసారుల దహార్తిని తీర్చేందుకు ఈ విధంగా ఉచిత మొబైల్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించడం చాలా ఆనందదాయకమన్నారు. అలాగనే శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ,విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వటం , విద్యార్థి విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విలువలపై శిక్షణ ఇవ్వడం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.





అనంతరం కలెక్టర్ పాదాచారులకు కూలింగ్ మజ్జిగ ను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను కొనియాడారు. శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మానవసేవయే, మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో గత 25 సంవత్సరాలు నుండివేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని , ముఖ్యంగా గత రెండు సంవత్సరముల నుండి ఉచిత మొబైల్ కూలింగ్ మినరల్ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని గోవింద రెడ్డి తెలిపారు. అంతేకాకుండా మానవుడు ఐ పుట్టినందుకు ఈ సమాజం కోసం ,పేద ప్రజల కోసం ,దేశం కోసం ఒక చిన్న మంచి పని చేసి చనిపో అన్న స్వామి వివేకానంద సూక్తిని కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మాచర్లలోని స్వామి వివేకానంద సేవాశ్రమం పక్కన కూడా ప్రతిరోజు నిత్యం 24 గంటలు ఉచిత తాగునీటి వసతులు కల్పించామని రాత్రి , పగలు కూడా ప్రజలకు అందుబాటులోనే ఉంటుందని ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ , మాచర్ల మండల తాసిల్దార్ కిరణ్ కుమార్ , కమిషనర్ డి వేణుబాబు , సర్వేయర్లు, ఆర్ఐలు, విఆర్వోలు శ్రీరామ కృష్ణ సేవా సమితి సభ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ అందుగుల చంద్రయ్య, ముత్యాల పాపి రెడ్డి ,పి.హరిబాబు ,చెన్నకేశవరెడ్డి, లైన్స్ క్లబ్ సెక్రటరీ మేడం పుల్లారావు , పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి:-ఏటి కృష్ణ



**జనసముద్రం న్యూస్ మార్చి 31: డిండి:-**

ధైర్యం,శక్తిసామర్థ్యాలకు ప్రతీకుడైన వీరహనుమాన్ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో 02-04-2026 గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బిజెపి అసెంబ్లీ కన్వీనర్,ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు ఆమనగంటి కృష్ణ తెలిపారు.

స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆరోజు ఉదయం 6:30 గంటలకు ఆంజనేయస్వామికి అభిషేకంతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం5:00గంటలకు శ్రీరామాంజనేయ విగ్రహాల శోభాయాత్ర కార్యక్రమాన్ని కోలాటల బృందం,చిరుతల రామాయణ భజన బృందం,వివిధ వేషధారణలు,డీజే పాటల నడుమ అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని డిండి మరియు పరిసర గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏటి కృష్ణ కోరారు.

## రైతులపై ఇంత కక్ష సాధింప....





**- రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ.....**
**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...**



**మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 31( జనసముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న మంజీర నదిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూర్చొని సింగూరు నుండి నీరు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. సింగూర్ నుండి 0.3 నీరు విడుదల చేయకపోతే లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

గత అసెంబ్లీలో ప్రస్తావించిన విషయం తెలిసిందేనని, రోజు నీటి పారుదల శాఖ మంత్రికి కూడా ఐదు సార్లు ఫోన్ చేసినప్పటికీ సరే అని చెప్పి, తప్పించుకుంటున్నారని ఆమె తెలిపారు.

ఇప్పటికైనా సింగూర్ నుండి చిన్న ఘనపూర్ ఆనకట్టకు జీరో పాయింట్ త్రీ నీరు విడుదల చేసి పంటలను వరి పంటలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని హామీ అన్నారు. సింగూరులో ప్రస్తుతం సింగర్ లో ఏడు 7- 4.5 నీరు ఉన్న కూడా చిన్న ఘనపు రానకట్టకు నీరు వదలక పోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రోశయ్య ఉన్నప్పుడు నేను కూడా నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నాను అని ఆమె తెలిపారు. అప్పట్లో సింగూర్ లో నీటిమట్టం 4 - టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ కూడా జీరో ఉన్నప్పటికి కూడా 0-2 నీరు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి ఘనపూర్ ఆనకట్టకు నీరు విడిపించానని ఎమ్మెల్యేసునీతలక్ష్మారెడ్డి విలేకరుల సమక్షంలో తెలిపారు.


ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్,యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు, కోనాపూర్ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, సంగయ్యపేట్ సర్పంచ్ పుత్ర కాంతమ్మ ప్రభాకర్, వరిగుంతం సర్పంచ్ యోహన్, యువ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, పోతంశెట్టిపల్లి సురేష్ గౌడ్, సోమ నర్సింలు, పోతంశెట్టిపల్లి గౌరీ శంకర్, సీనియర్ నాయకులు చిట్యాల యాదయ్య, కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 31,**

వేసవి కాలంలో దొంగతనాలు నివారించేందుకు, జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించగలరు:

- ఎవరికి వారు తమ ఇంటి వద్ద, అలాగే గ్రామ వీధులలో సమూహంగా సీసీ కెమెరాలు (జజ ఝుఎవతీఝం) తక్షణం ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంటి గేటుకు మరియు మెయిన్ డోర్కు బలమైన తాళాలు వేసి బయటకు వెళ్లాలి.
- బయటకు వెళ్లేటప్పుడు గేట్లు, మెయిన్ డోర్లకు కర్టెన్లు కవర్ చేసి, ఇంట్లో లైట్స్ వేసుకుని, ఇల్లు ఖాళీగా ఉన్నట్లు కనిపించకుండా జాగ్రత్త పడాలి.
- ఎక్కువ కాలం పాటు బయటకు వెళ్లే సమయంలో, నమ్మకమైన వ్యక్తులకు లేదా పొరుగువారికి ఇల్లు అప్పగించి వెళ్లాలి.
- ఇంటి వద్ద నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు నిర్లక్ష్యంగా ఉంచవద్దు.
- తెలియని వ్యక్తులను ఇంటి వద్దకు అనుమతించవద్దు.
- అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- రాత్రి సమయాల్లో వీధి లైట్లు పనిచేసేలా చూసుకోవాలి మరియు పరిసరాలపై గమనిక ఉంచాలి.
- పొరుగువారితో పరస్పరం మాట్లాడి అప్రమత్తంగా ఉండాలి.
- అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్కు కాల్ చేయండి లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించండి.




దొంగతనాల నివారణ లో ప్రజలదే ప్రముఖ పాత్ర.
మీ భద్రత - మా బాధ్యత.

ఇట్లు, ఎస్.ఐ, వి. చంద్రశేఖర్, కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్

## గీతా విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన జేమ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మరియు బ్రోంజ్ మెడల్స్ వీటితోపాటు ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్స్ పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ లింగారావు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అలాగే గురుకులాలో సీట్లు సాధించిన ఏడుగురు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లింగారావు తల్లిదండ్రుల సమక్షంలో అభినందించడం జరిగింది.


## ఎఫ్.ఆర్.ఎస్.హాజరుకు మంగళంపలికి ఆన్ డ్యూటీ పేరుతో తిరిగే ఉపాధ్యాయుడిపై పెద్దపల్లి డిఈఓ ఫిర్యాదు

### ఆన్ డ్యూటీ పేరుతో విధులకు డుమ్మా కొట్టే ఉపాధ్యాయుడిపై చర్యలు గైకొనాలి.









**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మార్చి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి ఉపాధ్యాయుడు అలుగువెల్లి సరోత్తం రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) అనే ఉపాధ్యాయుడు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంపుల నుండి ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వేసుకొని ఆన్ డ్యూటీ పేరుతో ఇతరత్రా స్కూళ్లలో పబ్బం గడుపుతున్న విషయంపై పెద్దపల్లి డీఈవో కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు మహిళా సీనియర్ సామాజిక కార్యకర్త రాం.పద్మ తెలిపారు.

ఇటీవల 12 మార్చి 2026న కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు) పాఠశాలలో సంచరించడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

దీంతో సదరు ఉపాధ్యాయుడి విధుల నిర్లక్ష్యంపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డీఈవో పెద్దపల్లి కి, ఓదెల మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు పత్రం అందజేసినట్లు రాం. పద్మ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు.

గుంపుల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిని, ఓదెల ఎంఈఓ ని మభ్యపెడుతూ వారి కళ్ళకు గంతలు కట్టినట్లు వ్యవహరిస్తూ ఎఫ్ఆర్ఎస్ హాజరు వేసుకున్న అనంతరం ఓడీ (ఆన్ డ్యూటీ) పేరుతో ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ డిటిఓ/యస్.టీ.ఓ ల పనిపై తిరుగుతూ.. తన వ్యక్తిగత పనుల నిమిత్తం జమ్మికుంట ఉన్నత పాఠశాలలోనే గడపడం విశేషం. తక్షణమే పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి, ఓదెల మండలవిద్యాశాఖ అధికారి స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి ఉపాధ్యాయుడు సరోత్తం రెడ్డి పై తగువిధంగా చర్యలు గైకొనాలని రాం. పద్మ "డిమాండ్" చేశారు.

## ఆలూరు శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులతో వసూలు చేసిన సొమ్ము స్వాహా చేసిన యాజమాన్యం.




**( కర్నూలు జిల్లా) ఆలూరు మార్చి 31 జనసముద్రం న్యూస్:-**

ఆలూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2025 విద్యా సంవత్సరంలో వార్షికోత్సవ దినోత్సవం పేరుతో విద్యార్థుల నుండి వసూలు చేసిన మొత్తాన్ని వార్షికోత్సవం జరపకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వసూలు చేసిన సొమ్ము తిరిగి ఇవ్వకపోవడంతో మంగళవారం పాఠశాల దగ్గర ఉద్రిక్తత నెలకొంది. వార్షికోత్సవ వేడుకల కొరకు వసూలైన భారీ సొమ్మును గతేడాది శ్రీ చైతన్య పాఠశాలలో వార్షికోత్సవ వేడుకల నిర్వహణ కోసం ఒక్కో విద్యార్థి నుండి భారీగా నగదు వసూలు చేశారు. అయితే, ఆ విద్యా సంవత్సరంలో ఎలాంటి వార్షికోత్సవ వేడుకలు జరగలేదు. ప్రస్తుతం 2026 మార్చి నెల ముగుస్తున్నా, తాము చెల్లించిన నగదును రీఫండ్ చేయాలని కోరుతున్న తల్లిదండ్రులకు స్కూల్ నుండి సరైన స్పందన రావడం లేదు.

ఏ ఓ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో.తల్లిదండ్రులు ఈ విషయమై స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏ ఓ ) రమి రెడ్డిని నిలదీయగా, ఆయన బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీరు నాకు డబ్బులు ఇవ్వలేదు, నేరుగా మేనేజ్మెంట్తోనే మాట్లాడుకోండి అంటూ ఏ ఓ తప్పించుకునే ప్రయత్నం చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. స్కూల్ ఫీజు కౌంటర్లోనే డబ్బులు కట్టిన తమకు ఇలాంటి సమాధానం చెప్పడం శ్రీ చైతన్య వంటి పెద్ద విద్యాసంస్థకు తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్షికోత్సవం జరపనప్పుడు ఆ సొమ్మును వెంటనే తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయాలని లేదా ఫీజుల్లో సర్దుబాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేస్తామని, పాఠశాల ముందు పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.

## మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు -కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, రాపిడో కెప్టెన్ల కోసం స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాల్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన 'అరైవ్ - అలైవ్' మూడవ దశ అవగాహనా కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతా యుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.

'మానవ తప్పిదాలే మరణ శాసనం' గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్



ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అజాగ్రత్తల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నా యని తెలిపారు.

బాధితుల్లో పురుషులే ఎక్కువ, ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులే ఉండటం గమనార్హమని, ఒక వ్యక్తి మరణం ఆ కుటుంబం మొత్తాన్ని వీధిన పడేస్తుందని గుర్తు చేశారు.బ్లాక్ స్పాట్లపై నిఘా ఏర్పాట్లు కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని అన్నారు..అక్కడ గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా హుజురాబాద్ లింగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటికే సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధ తిని అలవరచుకోవాలని సూచించారు.

# దళారులును ప్రోత్సహించిన బ్యాంకు అధికారులు.

**-కెనరా బ్యాంకులో ఉద్యోగుల రౌడీ రాజ్యం.**
**-ఖాతాదారులును ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న బ్యాంక్ ఉద్యోగి కృష్ణ.**
**-బ్యాంక్ మేనేజర్ మాటను విస్మరించిన బ్యాంక్ సిబ్బంది.**
**-దళారులను ప్రోత్సహిస్తున్న బ్యాంక్ సిబ్బంది.**








**కుందుర్పి, మార్చి,30, జనసముద్రం న్యూస్ :**

కుందుర్పిలో కెనరా బ్యాంక్ శాఖలో ఆ శాఖ ఉద్యోగులు ఖాతాదారుల పైన ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ రౌడీయిజ్యం తలపించేలా వ్యవహరిస్తున్నారు ఖాతాదారులు మండిపడుతున్నారు. సోమవారం స్థానిక కెనరా బ్యాంక్ లో ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది కృష్ణ వాగ్వాదంకు దిగిన ఘటన చోటు చేసుకుంది. ఈసందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ.

మండల కేంద్రం కుందుర్పి కెనరా బ్యాంక్ అవతరించి కొన్ని దశాబ్దాలు అవుతుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక ఖాతాదారులున్న కుందుర్పి కెనరా బ్యాంక్ జిల్లాలోనే ఒకటి, రెండోస్థానం నిలిచినధి అన్నారు. ఆనాటి నుంచి ఈరోజు వరకు కెనరా బ్యాంకుకు వెళ్లే కస్టమర్లను బ్యాంక్ సిబ్బంది ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపుతున్నారని ఎక కరువు పెట్టారు. ఖాతాదారులను దేవుళ్ళు బావించాల్సింది పోయి ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఏమిటిని ప్రశ్నించారు. ఖాతాదారులను ఎలా పడితే అలా తిడుతున్నారుని మదన పడుతున్నారు. బ్యాంక్ మొత్తం నా గుప్పెట్లో ఉందని కెనరా బ్యాంక్ ఉద్యోగి కృష్ణ విర్రవీగుతున్నారు ఖాతాదారులు ఆగ్రహించి నారు. ఖాతాదారులతో నువ్వేమైనా నాకు జీతాలు ఇస్తున్నారా అని ఖాతాదారుల పనులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న కృష్ణ అనే ఉద్యోగి ఖాతాదారులతో మర్యాద లేకుండా ఎలా పడితే అలా మాట్లాడడం తగదన్నారు.ఆయన ఏకవచనంతో మాట్లాడు తున్నారు. నీకు ఇష్టం వచ్చింది చేసుకోపో నన్ను ఎవరు ఏం చేయలేర అని నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. నువ్వు బ్యాంక్ మేనేజర్ చెప్పుకో రీజినల్ మేనేజర్కైనా ఆయన చెప్పుకో అని అన్నారు. కెనరా బ్యాంక్ మేనేజర్ ఖాతాదారులకు పనులు చేసి పెట్టు అన్న మేనేజర్ మాటను సైతం విమ్మరించి ఖాతాదారులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఆ బ్యాంక్ ఉద్యోగి తేజ రోజా కూడా అలానే వ్యవహరించడం పట్ల ఆందోళన చెందుతున్నారు. మీరు మాకు ఏమీ శ్యాలరీ ఇవ్వడం లేదు మీ పనులు ఎందుకు చేస్తాం అంటున్నారు. మా పనులు కొంచెం చేసి పెట్టండి అయ్యా అని ఖాతాదారులు వేడుకున్నా కూడా వాళ్ళు మనసు కరగట్లేదున్నారు. నీకు ఇష్టం వచ్చింది చేసుకోపో అని ఇంకో ఉద్యోగి అన్నారు. ఇలాకస్టమర్లనుఇష్టారాజ్యంగా తిట్టడం బాధాకరమని అన్నారు.. బ్యాంకులో మాత్రం లక్షల్లో డిపాజిట్లు చేయించుకుంటున్నారు. ఎక్కడరా చేయడానికి కేవలం 20 రూపాయలు ఇస్తున్నారు.

ఖాతాదారులుకు క్యాష్ లేదని సమాదానం ఇవ్వడం తగదన్నారు. ఖాతాదారుల పనులు బ్యాంకులో జరగాలంటే క్షణంలో పనులు జరుగుతాయన్నారు. బ్యాంక్ ఉద్యోగులతో కొంతమంది దళారులను కుమ్మక్కు అయి కమిషన్ కోసం కక్కర్తిపడి పనిచేస్తున్నారు. బ్యాంకుతో ఏ సంబంధం లేని వ్యక్తులు బ్యాంక్ లోపలికి వెళ్లి వాళ్లు పనులు చేసుకొని వస్తున్నారు. కమిషన్ ఇచ్చే వాళ్లకు వాళ్ల పనులు కూడా వీళ్లే చేస్తున్నారు. ఎందుకంటే కమిషన్ వస్తుందని ఆశతో కనుక. మహిళా సంఘాలు కొంత లోను తీసుకొని ఆ మొత్తాన్ని లోన్ ఖాతా నెంబర్ కు కట్టడానికి వెళితే. లోన్ నెంబర్ను కొట్టివేసి లోన్ సేవింగ్ అకౌంట్ కు అమౌంట్ జమ చేస్తున్నారు. ఇలా జరగడం వల్ల నెలవారి కంతు కట్టడానికి మహిళా సంఘాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సేవింగ్ అకౌంట్ లోని డబ్బును వాళ్లకి ఇష్టం వచ్చినప్పుడు లోన్ అకౌంట్ కు బదిలీ చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల సకాలంలో లోను కట్టలేదని, ఆ సంఘానికి చార్జెస్ కింద ఎక్కువ డబ్బు కట్ అవుతుందిన్నారు. ఈ విషయాన్ని చాలా సార్లు బ్యాంక్ ఉద్యోగులతో చెప్పినా ఏమాత్రం స్పందన లేదున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ నగరాలలో కూడా బ్యాంకు పనులు రెండు మూడు గంటల వ్యవధిలో పూర్తిచేసి కస్టమర్లను మర్యాదపూర్వకంగా మాట్లాడించి సహకరిస్తారు. కానీ కుందుర్పి కెనరా బ్యాంక్ లో ఈరోజు బ్యాంకు వెళితే దాదాపు ఒక నెలపాటు కస్టమర్లను తిప్పుతూనే ఉంటారున్నారు. ఖాతాదారులను టార్గెట్ చేసుకొని వచ్చిన వారిని సూటి పోటీ మాటలతో మాట్లాడి మహిళలను కూడా అసభ్య పదజాలంతో దూషించడం ఏమిటిని స్థానికులు వాపోయారు. కెనరా బ్యాంక్ సిబ్బంది కృష్ణ తేజ పరోక్షంగా ఖాతాదారులను సూటుపోటు మాటలతో ఇబ్బంది పెడుతున్నారు.


అలాంటి ఖాతాదారులను ప్రత్యేకంగా గుర్తుంచుకొని వాళ్లు పనులు జరగకుండా కాలయాపన చేస్తున్నారు. ఖాతాదారులు గట్టిగా మాట్లాడితే పోలీస్ అధికారులుకు కంప్లైంట్ ఇస్తామని బెదిరిస్తున్నారు.





# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం -టిటిడి

**- పట్టు వస్త్రాలు ముత్యాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు**
**- టీటీడీ, జిల్లా అధికారులు సమిష్టిగా విస్తృత ఏర్పాట్లు**
**- భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ**
**- భక్తులకు తలంబ్రాలు ప్యాకెట్లు, శ్రీవారి ప్రసాదం సిద్ధం**













**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,మార్చి31:**

ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం 6. 30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య శ్రీ సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

టిటిడి ఈవో ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు టీటీడీ ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

- ఏకశిలానగరంలో ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ**

- శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 1న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**ఇంజినీరింగ్:**

- కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేలా ఏర్పాట్లు.
- ప్రతి గ్యాలరీలో భక్తులకు సకాలంలో సేవలు అందెలా పారా మెడికల్ సిబ్బంది, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు.
- కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 28 కియోస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశారు.
- కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు.
- నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఏర్పాటు
- శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా చలువ పందిళ్లు, నీటి పిచుకారి యంత్రాలు ఏర్పాటు.
- ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్డు ఏర్పాటు.
- శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ఈడీ స్క్రీన్ లు.

.ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులు ఏర్పాటు.

**నిఘా మరియు భద్రత:**

.టిటిడి విజిలెన్స్ విభాగం, అబ్జర్వేషన్ టీం, ఫైర్ సిబ్బంది 510 మంది, టిటిడి స్కౌట్స్ 200 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం 3,000 మంది సేవలు

.అదేవిధంగా 235 సిసి కెమెరాలు, 12 డ్రోన్ లు, కామాన్ కమెండ్ కంట్రోల్ సెంటర్, మరో మూడు 3 సబ్ కంట్రోల్ రూమ్ ల నుండి పర్యవేక్షణ.

.కళ్యాణానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం కడప వైపు 13, తిరుపతి వైపు 5 చోట్ల పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు.

.దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు.

**అన్నప్రసాదాలు:**

- బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ.

.ఇందులో రుచికరమైన అన్నం, సాంబరు, రసం, మజ్జిగ, పచ్చడి, కర్రీ, బెల్లం పొంగలి అందిస్తారు.

.కల్యాణాన్ని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి పులిహోర, రవ్వ కేసరి, మైసూర్ పాక్, బిస్కెట్ ప్యాకెట్, కారాసు, అరటిపండు, టిష్యూ పేపర్, ఉడెన్ స్పూన్, 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫరా, 2 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, లక్ష టెట్రా ప్యాకెట్లు

రవాణా

- ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం.

.ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు.

**పుష్పాలంకరణలు:**

- కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు.

-మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు:

- శ్రీ సీతా రాముల కల్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వైద్యం:**

-13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

**పారిశుద్ధ్యం:**

- కళ్యాణ వేదిక, ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.

**డిప్యూటేషన్ సిబ్బంది - శ్రీవారి సేవకులు:**

.500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు సౌకర్యవంతంగా సేవలు అందిస్తారు.

ఎస్వీబీసీ

- శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించేందుకు వీలుగా హెచ్‌డి క్వాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram